రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 13 : ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులిస్తామన్న కాంగ్రెస్.. బడ్జెట్‌లో 8 శాతం లోపే నిధులు కేటాయించడంపై టీయూ పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జయంతి, సోషల్ మీడియా ఇన్‌చార్జి రవీందర్ మండిపడ్డారు. ఇందుకు నిరసనగా టీయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేసి మాట్లాడారు. బడ్జెట్‌ను సవరించి యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ఆడిటోరియం, హెల్త్ సెంటర్, మినీ స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కమిటీ సభ్యులు అక్షయ్, హన్మాండ్లు, నవ్య, రేణుక, ప్రవీణ, ఆకాశ్ పాల్గొన్నారు.

ఈ-పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

ఎరువుల కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

వర్ని, ఫిబ్రవరి 13: డీలర్లు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్‌హుస్సేన్ సూచించారు. మండలకేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల విక్రయాలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల కొరత రాకుండా ఫైవ్స్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తగిలేపల్లి శివారులో పంటల నమోదును పరిశీలించారు. వెంట ఏవో నగేశ్‌రెడ్డి ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Sayed Vajid** S/o Sayed Khaja Moinuddin, Aged 39 Yrs, Occ Business, R/o H.No.7-14-738, Khoja Colony, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plots No.19 & 20 bearing Mpl. No.7-11-287/1/A/1 (Assessment No. 1046090633) lies in Sy No.2813/A of Nizamabad shivar, situated in Ward No.7, Block No.11 nearest to H.No.7-11-287/1, Islampura (near Railway Line), Nizamabad admeasuring 200.00 Sq. Yds or 167.22 Sq.Mtrs within the limits of Municipal Corporation, Nizamabad under the jurisdiction of Regn. Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Document No.6403/2021, Dtd.06.04.2021 SRO Nizamabad).

Bounded by: North: Railway Boundary, **South::**15-0"wideRoad, **East::** Plot No.18 **West::** 20-0" wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to Borrower: **Thouda Ravindhar** S/o Thouda Rajender, Age 33 Yrs, Occ:Business, R/o H.No.1-10, Puppalapally (V) Jakranpally (M) Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Thouda Rajya Laxmi.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Place of Dismantled House bearing G.P.No.2-27/6 (Assessment No.905) admeasuring total site area 31'-0 X 50'-5"= 1563.02 Sq.ft equal to 173.67 Sq. Yds or 145.20 Sq.Mtrs situated at Puppalapally Village of Jakranpally mandal, Nizamabad district, within the limits of Gram Panchayat Puppalapally, under the jurisdiction of Regn Sub Dist Armoor and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No.396/2024 Dt.20.01.2024 SRO Armoor].

AS BOUNDED BY: NORTH : Open Place of Thouda Rajya Laxmi,SOUTH :House of Thouda Ravindhar,EAST : Road,WEST: Open place of Tekumalle Gangadhar

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

PUBLIC NOTICE

My client is the Pattedar and possessor of the land comprised in Sy.No. 122/A to the extent of Ac.1.08gts., situated at Kante shwar Shivar, Nizamabad, having Patta Pass Book on my client's name Tulla Raju Bai, now Tulla Raja Gangavva with Katha No. 183195 and as the land now has become non-agriculture land, she has developed and fixed stones and on doing this some of the miscreants are trying to forge and fabricate some documents and trying to sell the property and I call upon the Public that any purchaser **"BE AWARE"** that the above land exclusively belongs to my client and we have all the documents from the beginning, so, if anybody on a false pretext tries to sell this property, they will be purchasing at their own risk, so I call upon general public not to purchase any piece of land and waste your money.

This is the information given to the General Public.

Dt. 13-02-2024 ,Nizamabad.

Sd/- T,GANGADHAR, D,VENU & P,DILIP
Advocates, Nizamabad.
Cell: 98491 07614

ప్రజా ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలందరికీ తెలియజేయుట ఏమనగా నా క్లయింట్లు 1) శ్రీమతి యాస్మిన్ బేగం, తండ్రి: షేక్ హుస్సేన్ @దాదాభాయ్, నివాసము: నాందేడ్, 2) నబీలా మహ్‌విష్ తండ్రి: సాజిద్, నివాసము:నాందేడ్,3) సాజిద్ (లేట్ ఫహిముద్దా భర్త) నివాసము: నాందేడ్ వారి మైనరు పిల్లలు షిఫా మహ్‌రోజ్, బుష్ర తమ్‌కిన్ ముబషిర ఫిర్‌ధోజ్, బలీనా మెహక్,మోహమ్మద్ గార్ల ఆదేశానుసారం ఈ ప్రకటన జారీ చేయుచున్నాను.శ్రీ షేక్ హుస్సేన్ @ దాదాభాయ్ గారు 30-04-2021 నాడు స్వర్గస్థులైనారు, వారు చనిపోతూ క్రింది ఆస్తులను ఎటువంటి పంపకము వారి కుటుంబ సభ్యులకు చేయలేదు.

1. ఇల్లు నెం. 2-2-83, రెంజల్ బేస్, బోధన్, 2. దాదా భాయ్ ఇండస్ట్రీస్ (రైస్‌మిల్) నెం. 2-1-112/1, రెంజల్ బేస్, బోధన్ 3. వ్యవసాయ భూమి 18 ఎకరాలు, పాండు తర్నా, బోధన్ 4. వ్యవసాయ భూమి 4 ఎకరాలు బోధన్ శివారు. 5. ఎ.ఆర్.పి. క్యాంపులో వ్యవసాయ భూమి మరియు ఇతర ఆస్తులు.

మహ్మదీయ చట్ట ప్రకారము పైన చూపబడిన నా క్లయింట్లు, బషీరా బేగం భర్త : లేట్ షేక్ హుస్సేన్ @ దాదా భాయ్ మరియు శ్రీమతి నస్రీన్ సుల్తానా భర్త: లేట్ ఫసియుద్దిన్ లకు వారసత్వ హక్కులు సంక్రమిస్తాయి. కాని శ్రీమతి నస్రీన్ సుల్తానా భర్త: లేట్ ఫసి ఉద్దిన్ ఇట్టి ఆస్తులను నా క్లయింట్ల అనుమతి లేకుండా తప్పుడు కాగితాలు సృష్టించి అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారము అందింది.

కాబట్టి అట్టి ఆస్తులను నా క్లయింట్ల అనుమతి లేకుండా కొనకడదని, ఒక వేళ కొన్న హక్కులు సంక్రమించవని మరియు చట్టలీత్యా బాధ్యులు అవుతారని ఈ ప్రకటన ద్వారా తెలియచేస్తున్నాను.

సం/- **ఎజాజ్ అహ్మద్,** న్యాయవాది,
బోధన్
సెల్ నెం. 9394867745

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, ఫిబ్రవరి13: ప్రజా శ్రేయస్సు కోసమే కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. నగరంలోని 10వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించి సమావేశంలో కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిరు వ్యాపారులు, ఆడబిడ్డలు, చేతివృత్తుల వారికి రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్, బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు స్రవంతిరెడ్డి, శంకర్, కిశోర్, నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలోకి ఇద్దరు కార్పొరేటర్లు..

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి సమక్షంలో 39, 50వ డివిజన్ల కార్పొరేటర్లు నిచ్చెంగ్ లతా కృష్ణ, బట్టు రాఘవేంద్ర బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. బీజేపీ నుంచి పోటీచేసి గెలుపొందిన వీరు.. గతంలో బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. తాజాగా తిరిగి బీజేపీ గూటికి వచ్చారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

మైనింగ్ శాఖ స్పెషల్ డ్రైవ్

ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 13: అక్రమ మైనింగ్, ఇసుక, మొరం తరలింపును అడ్డుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మైనింగ్ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. జనవరి 28 నుంచి ఇప్పటివరకు 38 వాహనాలపై కేసులు నమోదు చేసి మొత్తం రూ.4,62,220 జరిమానా విధించామన్నారు.

నేడు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కోటగిరి, ఫిబ్రవరి 13: పొతంగల్ మండల కేంద్రంలోని ఈ నెల 14న సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం, ఎంపీ బీబీపాటిల్, డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గ్రాబీజ్ ఫ్యాషన్ పేరుతో మోసాలు

బాధిత యువతి ఫిర్యాదుతో వెలుగులోకి

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 13: నిరుద్యోగ యువతను టార్గెట్ చేస్తూ ఉద్యోగాల పేరిట డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఓ చైన్ సిస్టమ్ కంపెనీ గుట్టు రట్టయ్యింది. నగరంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో గ్రాబీజ్ ఫ్యాషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆన్‌లైన్ షాపింగ్ పేరుతో ఆఫీస్ ఏర్పాటు చేసి రూ.45 వేలచొప్పున వసూలు చేస్తూ సభ్యులను చేర్చుకుంటున్నారు. చేరినవారు మరో ఇద్దరిని చేర్పించాల్సి ఉంటుంది. ఈ చైన్ సిస్టం ఆఫీసులో మంచిర్యాల జిల్లా జన్నారం గ్రామానికి చెందిన ఓ యువతి నెలక్రితం రూ.45 వేలు చెల్లించి సభ్యురాలుగా చేరింది. ఆమె ద్వారా ఇతరులెవరూ చేరకపోవడంతో మంగళవారం నిజామాబాద్‌కు వచ్చింది. తాను కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగడంతో అక్కడ ఉన్న ఉద్యోగులు యువతిపై తిరగబడ్డారు. దీంతో తాను మోసపోయిన్నట్లుగా గ్రహించి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కంపెనీ మేనేజర్ వెంకటసాయిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. ఈ చైన్ సిస్టమ్‌లో ఇప్పటి వరకు 40 మంది చేరినట్లు తెలిసింది.

జేఈఈలో మెయిన్స్‌లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

మినహాజ్ అబ్దుల్ హది శివప్రథం సుప్రీత్ అబ్దుల్ మాలిక్

ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 13: నగరంలోని కాకతీయ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చారు. మినహాజ్ 99.68, సుప్రీత్ 99.41, శివ ప్రథం 99.22, అబ్దుల్ హదీ 98.22, అబ్దుల్ మాలిక్ 97.42, కేతన 97.41, అనిశ్ కుర్దుకర్ 97.01, మణికాంత్ 94.65, ఇజాన్ ధమామి 94.51, రిషిక్ సాయి 94.48, అఖిలేశ్ 93.95, తేజస్విని 93.50, సాయి వరుణ్ 92.39, భార్గవసాయి 91.63, కౌశిల్ 91.05, తాయబ్‌అలీ 90.48తోపాటు 90 పర్సంటైల్ సాధించినవారు 17 మంది ఉన్నారని చైర్‌పర్సన్ విజయలక్ష్మి, డైరెక్టర్ రామారావు తెలిపారు.

ఈ సందర్భంగా వారిని మంగళవారం ఘనంగా సన్మానించారు. పట్టుదల, క్రమశిక్షణతోపాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పరీక్షల్లో కాకతీయ విద్యార్థులు మొదటి స్థానంలో నిలుస్తున్నారని అన్నారు.

పోలీస్ శాఖలో బదిలీలు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 13: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వర్తిస్తున్న అదనపు డీసీపీ జయరామ్‌ను మాదాపూర్ అడిషనల్ డీసీపీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్ ఎస్వోటీలో పని చేస్తున్న నారాయణను నిజామాబాద్(అడ్మిన్) డీసీపీగా నియమించారు. నిజామాబాద్ ఏసీపీ ఎం.కిరణ్ కుమార్‌ను మహబూబ్‌నగర్ డీసీఆర్‌బీ డీఎస్పీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్ సిటీ, ఆసిఫ్ నగర్‌లో పని చేస్తున్న ఎల్.రాజా వెంకట్‌రెడ్డిని నియామించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ డీఎస్పీగా పని చేస్తున్న కె.జగన్నాథరెడ్డి ఏసీబీ విభాగానికి ట్రాన్స్‌ఫర్ కాగా, ఆయన స్థానంలో ఇంటలిజెన్స్ విభాగంలో బాన్సువాడ డీఎస్పీగా పని చేస్తున్న టి.సత్యనారాయణకు పోస్టింగ్ కల్పించారు.

నేడు వసంత పంచమి ఆలయాలు ముస్తాబు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 13: చదువుల తల్లి సరస్వతీదేవి జన్మతిథిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలో బుధవారం ప్రత్యేక పూజలు, వివాహాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తిథుల్లో పంచమి.. వారాల్లో బుధవారం, నక్షత్రాల్లో రేవతి అత్యంత అనుకూలమైన శుభముహూర్తం కావడంతో వందలాది వివాహాలు, గృహ ప్రవేశాలు తదితర వేడుకలను నిర్వహించేందుకు ప్రజలు ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో రైల్వేస్టేషన్, బస్టాండ్లు, కల్యాణ మండపాలు, షాపింగ్‌మాల్స్ సందడిగా మారాయి. జిల్లాకేంద్రంలోని అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి.

24న టేకేదార్ల జిల్లా సమావేశం

ధర్పల్లి, ఫిబ్రవరి 13 : బీడీ టేకేదార్ల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో టేకేదార్ల సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దుంపాల నారాయణ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం సిరికొండ, ధర్పల్లి మండలాల సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు చింత సురేందర్, టేకేదార్లు పాల్గొన్నారు.

నిజాంసాగర్ కెనాల్‌లో కత్తులు స్వాధీనం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 13 : మండలంలోని ధర్మారం(బీ) గ్రామం వద్ద నిజాంసాగర్ కెనాల్‌లో మంగళవారం సాయంత్రం సివిల్ పోలీసులు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఓ హత్య కేసు విచారణలో భాగంగా ఇద్దరు నిందితులును తీసుకువచ్చి, వారు అందించిన సమాచారం మేరకు కాలువలో కత్తులను స్వాధీనం చేసుకుని వెళ్లినట్లు సమాచారం.

కెనాల్‌లో గాలిస్తున్న పోలీసులు

- ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 13: జిల్లా ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ వారం క్రితం మృతి చెందిన ఓ అనాథకు ఇందూరు యువత ఆధ్వర్యంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సభ్యులు పాల్గొన్నారు.
- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 13 : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రవీందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన గోపీబాబు కామారెడ్డికి బదిలీ కాగా, ఆయన స్థానంలో సంగారెడ్డి నుంచి రవీందర్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది అభినందనలు తెలిపారు.
- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 13 : కామారెడ్డి జిల్లా రెడ్డిపేట్‌కు చెందిన సుధాకర్ బైక్‌పై నిజామాబాద్‌కు వచ్చాడు. మంగళవారం తిరిగి వెళ్తున్నక్రమంలో మాధవనగర్ బైపాస్ వద్ద తన ముందున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో ద్విచక్ర వాహనం బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సుధాకర్‌ను అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు.
- కోటగిరి, ఫిబ్రవరి 13: పొతంగల్ సమీపంలోని మంజీర నుంచి అనుమతి లేకుండా సోమవారం రాత్రి ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టుకున్నామని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని చింతలూర్ గ్రామానికి చెందిన కొలిప్యాక్ పీఏసీఎస్ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ కొడుకు శ్రునీత్‌కుమార్ జన్మదినం సందర్భంగా చింతలూర్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం యూనిపామ్స్ పంపిణీ చేశారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 13 : బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ ఎంఏ ఖలీమ్‌ను ఆర్ఐ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, సర్వేయర్ రత్నాకర్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, అలేఖ్య, రాకేశ్, ప్రసాద్ సన్మానించారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని అర్గుల్ మహిళా సంఘంలో చిన్న సంఘాల ప్రతినిధులతో కమ్యూనిటీ కోఆర్డినేటర్ భాజన్న జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యదర్శి గోక జయ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్థిక లావాదేవీలపై కమ్యూనిటీ కోఆర్డినేటర్ చర్చించారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 13: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో మండలంలోని మోడల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థులకు రెండో బహుమతి వచ్చిందని ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 13: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని మనోహర్‌బాద్‌కు చెందిన పాట్కూరిరి తిరుపతిరెడ్డిని నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి తెలిపారు. ఆయనకు ఎంపీ అర్వింద్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- **ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
- **బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్**

బోధన్, ఫిబ్రవరి 13: ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలు పాటించాలని, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని బోధన్ ఏసీపీ కేఎం కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బోధన్ ఆర్టీసీ డిపోలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమ ప్రాణాలతోపాటు ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుస్తున్న ఆర్టీసీ డ్రైవర్లను ఆయన అభినందించారు. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. సురక్షితంగా బస్సులు నడిపి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా సేవలు అందించిన పలువురు డ్రైవర్లను ఏసీపీ కిరణ్‌కుమార్, ఎంవీఐ శోభన్ బాబు సన్మానించి ప్రశంసా ప్రతాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

డ్రైవర్లను సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్, అధికారులు

- వేల్పూర్, ఫిబ్రవరి 13 : మండల కేంద్రంలో ఇరువర్గాల మధ్య వివాదానికి దారి తీసిన స్థలాన్ని ఎంపీ ధర్మపురి అర్వింద్ మంగళవారం పరిశీలించారు. ఇరువర్గాల మధ్య ఏర్పడిన సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఒకే వర్గంపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.
- నవీపేట, ఫిబ్రవరి 13: నవీపేట తహసీల్దార్ ధన్వాల్ బదిలీ అయ్యారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన నవీపేటకు బదిలీపై వచ్చారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆయనను ఎడపల్లికి బదిలీ చేసింది. తహసీల్దార్ ధన్వాల్ కేవలం ఎనిమిది నెలలపాటు పనిచేయగా. ఆయన స్థానంలో వర్ని తహసీల్దార్ నారాయణ రానున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.
- మోర్తాడ్, ఫిబ్రవరి 13: నల్గొండలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగసభకు మోర్తాడ్ నుంచి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ఎండగట్టడంతో పాటు తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కేసీఆర్ నేతృత్వంలో వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. నల్గొండకు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏలియా, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పాపాయి పవన్, సొసైటీ చైర్మన్ కల్లెం అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.
- ముప్కాల్, ఫిబ్రవరి 13: ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు హెచ్ఎం, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

జాతీయస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థిని

మాక్లూర్, ఫిబ్రవరి 13 : గుజరాత్‌లో ఈనెల 16 నుంచి 19 వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి టోర్నమెంట్‌లో కస్తూర్బా విద్యార్థిని గుగులోత్ లిఖిత పాల్గొననున్నదని పాఠశాల ప్రత్యేకాధికారిణి ప్రగతి మంగళవారం తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో 600 మీటర్ల పరుగుపందెంలో మొదటిస్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లిఖితను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

విద్యార్థిని లిఖితను అభినందిస్తున్న ఎస్‌వో ప్రగతి

నేడు పురాణీపేట్‌లో అక్షరాభ్యాస కార్యక్రమం

భీమ్‌గల్, ఫిబ్రవరి 13 : మండలంలోని పురాణీపేట్ పాఠశాలలో బుధవారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వీడీసీ, గ్రామయువత, పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమానికి రావాలని ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. విద్యార్థుల నమోదుకు ప్రచారం చేపట్టినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం కోసం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను పురాణీపేట్ పాఠశాలలో ప్రారంభించనున్నామని, వసంత పంచమిని పురస్కరించుకుని అక్షరాభ్యాస కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

రైతుల అరెస్టు శోచనీయం

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 13: సమస్యల పరిష్కారంలో భాగంగా ఢిల్లీకి వెళ్తున్న రైతులను హర్యానా ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేయడం శోచనీయమని అఖిల భారత రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ అన్నారు. రైతులపట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణమని పేర్కొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని పాన్‌గల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తమ హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటాలకు తాము పూర్తి మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, సీతారాం, సలీం, అశోక్, కబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో కొనసాగుతున్న భూ సర్వే

బాల్కొండ, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని సర్వే నం. 1333లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు సోమవారం ప్రారంభించిన సర్వే కొనసాగుతున్నది. ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దురాళ్ల ఏర్పాటు, భూమి, కొలతలు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం సర్వే చేపట్టారు. తహసీల్దార్ శ్రీధర్, సర్వేయర్లు, రాఘవేందర్‌రావు ఉన్నారు.

భారత్‌బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

కార్మిక సంఘాల నాయకులు పిలుపు

బోధన్, ఫిబ్రవరి 13: ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌కు బోధన్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాల వారు స్వచ్ఛందంగా సహకరించాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన